నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
5 సెప్టెంబర్
2025


# దళితుల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తున్న వెలిచాల రాజేందర్ రావు

**ప్రాణాలైనా అర్పిస్తాం దళిత**
**ఆత్మ గౌరవాన్ని కాపాడుకుంటాం**
**వెలిచాల రాజేందర్ రావు తీరుపై**
**కరీంనగర్లో దళితుల భారీ నిరసన**
**దళితులను అవమానపరుస్తున్న రాజేందర్**
**రావును వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలి**
**జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్**



**కరీంనగర్, సెప్టెంబర్ 4(నినాదం) :** దళితుల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తూ కనీస ప్రోటోకాల్ పాటించకుండా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయ ణల ఫోటోలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి కరీంనగర్ జిల్లా దళిత బిసి నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాదాసి ప్రభాకర్, మాదిగ విద్యార్థి నాయకుడు మాతంగి రమేష్ లు మాట్లాడుతూ, దళిత బిడ్డగా ఉన్నత విద్యావంతునిగా, పార్టీ అధికారంలో లేని సమయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి పార్టీని జిల్లాలో ముందుండి నడిపించిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఫోటో లేకుండా అదేవిధంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గందరగోళానికి గురి చేస్తున్నారని, దళిత బీసీలను అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం దళితుడైనందుకు మాత్రమే డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడని ఇది ముమ్మాటికి దళితులను అవమాన పరచడమే అని అన్నారు. ఇదే విషయమై రాజేంద్రరావును కొంతమంది నాయకులు ప్రశ్నించగా అది నాకు సంబంధం లేదని దాటవేసే ప్రయత్నం చేశారని, కానీ రాజేందర్ రావు కార్యాలయం నుండే ఫ్లెక్సీలు, పోస్టర్లు, బయటకు వచ్చినట్లు మా దగ్గర పూర్తి సమాచారం ఉన్నట్టుగా తెలిపారు. దీనికి రాజేందర్ రావు సమాధానం చెప్పాలని లేకపోతే రాబోయే రోజులలో జరగబోయే జరగబోయే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి, 30 సంవత్సరాలుగా పరిష్కారం కాని దళిత వర్గీకరణ అంశాన్ని పరిష్కరించి దళితులకు సమన్యాయం చేసే దిశగా పనిచేస్తూ, మరొకవైపు బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి బీసీల అభ్యుదయానికి కృషి చేస్తుంటే, కరీంనగర్ లో మాత్రం ఫ్యూడల్ రాజకీయాలతో, వెలమ దొరల రాజ్యాన్ని తీసుకురావడానికి రాజేందర్ రావు ప్రయత్నిస్తున్నారని, దీన్ని దళితులందరూ ఏకమై కచ్చితంగా ఎదుర్కొంటామన్నారు. రాజేందర్ రావు వ్యవహరిస్తున్న తీరు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉందని ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. రాజేందర్ రావు తన వైఖరి మార్చుకోకపోతే ఏ కార్యాలయం నుంచి అయితే దళిత వ్యతిరేక కార్యకలపాలు చేస్తున్నారో ఆ కార్యాలయాన్ని , ఆయన ఇంటిని వేల మంది దళితులతో ముట్టడిస్తామని హెచ్చరించారు.

# నిజాయితీ, అంకిత భావానికి నిదర్శనంఅసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ దేవేందర్

**టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్**
**జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 4(నినాదం) :** ఎస్ టి ఓ దేవేందర్ పదోన్నతి పదవీ విరమణ సన్మాన మహోత్సవం.అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ దేవేందర్ పదవి విరమణ సన్మాన మహోత్సవము ను ఉద్దేశించి టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,మన ప్రియమైన సబ్ ట్రెజరీ ఆఫీసర్ దేవేందర్ , 39 సంవత్సరాల సేవా ప్రయాణం ముగించు కుని, పదవీ విరమణ రోజునే ఎప్పుడెప్పుడు వస్తుందా అని నరాలు తెగే ఉత్కంఠతో ఎదురుచూచి ఎదురుచూచి అసిస్టెంట్ ట్రెజరర్ ఆఫీసర్ గా పదోన్నతి హోదా పొంది గౌరవ ప్రదంగా రిటైర్ అవుతున్నారు. ఇది ఆయన కృషి, నిజాయితీ, అంకితభావానికి ప్రభుత్వం ఇచ్చిన గౌరవ పట్టం అని అన్నారు.జీవితంలో హోదాలు శాశ్వతం కావు మనం ఉద్యోగిగా చేసిన సేవలు మంచి పనులు పేరు మాత్రం శాశ్వతంగా చిరస్మరణీయంగా ఉంటాయన్నారు దేవేందర్ తన సహోద్యో గులందరినీ మెప్పించారు. ఆయన ఇంకొంత కాలం మనతో ఉంటే బాగుండు అనిపించేలా అందరి హృదయాలు గెలుచుకున్నారు.ట్రెజరీ ఉద్యోగిగా జన్మించడం అంటే అదృష్టం. ఎందుకంటే జీతాలు ఇచ్చి జీవితాలను కాపాడే బాధ్యత ఈ శాఖకు లభించింది. అలాంటి గొప్ప శాఖలో పనిచేసి, చివరికి పదోన్నతి పొంది పదవీ విరమణ పొందడం నిజంగా గర్వకారణం.ఈ సందర్భంగా, తెలంగాణ ఎన్జీవోల సంఘం తెలంగాణ గెజిటెడ్ అధికారుల తరఫున, ఎంప్లాయిస్ జేఏసీ తరపున దేవేందర్ కు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తు, వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో టీజీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ బొంకూరు శంకర్ సంగం లక్ష్మణరావు డాక్టర్ అరవింద్ రెడ్డి కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి సర్దార్ హర్మేందర్ సింగ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి శంకర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ ట్రెజరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొండయ్య సందీప్ రెడ్డి పెన్షన్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెంద్యాల కేశవరెడ్డి మోసం అంజయ్య ఇల దాసరి లింగయ్య రోహిత్ ఆజ్గర్ శ్రీనివాస్ ట్రెజరీ ఉద్యోగులు వివిధ డిపార్ట్మెంట్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెన్షనర్లు అధిక సంఖ్య లో పాల్గొని పదవి విరమణ సన్మాన మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# అవయవ దానం చేద్దాం జీవన ప్ర'దాత'లమవుదాం

**అవయదానంపై విద్యార్థులకు**
**అవగాహన కార్యక్రమం**



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సదస్సు కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని కార్తికేయ ఐటిఐ కళాశాలలో చైర్మన్ లెంకలపెల్లి శరత్ సమక్షంలో, ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు నరహరి గురూజీ విద్యార్థులకు అవయవ దానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం, ఈ కార్యక్రమంలో లెంకలపల్లి శరత్ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ మన తనువు మట్టిలో కలిసిన మన అవయవాలతో ఇతరులకు పునర్జన్మను ఇవ్వడమే అవయవ దానం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. మరణం తర్వాత శరీరం దేనికి పనికిరాదని, కాల్చి వేస్తే బూడిద తప్ప ఏమీ రాదని, గుంతలో పూడిస్తే మట్టిపాలవుతుందని, అదే అవయవ దానం చేస్తే జీవితంలో మనం ఒక గొప్ప పని చేశామన్న సంతృప్తి ఈ రకంగా కలుగుతుందని అన్నారు.ఒకరి మరణాంతరం చేసే అవయవదానం మరొకరి ప్రాణాన్ని, ఓ కుటుంబాన్ని నిలబెడుతుందని,మరణం తర్వాత కూడా జీవించ గలిగే ఓ గొప్ప ప్రయత్నమే అవయవదానం అని తెలిపారు. ప్రపంచమే చీకటిగా బ్రతుకుతున్న చూపు లేని వారి కోసం, మా వంతుగా మా కళ్ళను దానం చేస్తామని తెలియజేశారు. తద్వారా ఇతరుల జీవితాలలో వెలుగులు నింపడమే కాకుండా మనం మరణించిన కూడా అవయవ దానం పొందిన వారిలో మాత్రం జీవించే ఉంటామని అన్నారు. అదే విధంగా, అవయవదానం చేయడానికి అందరూ ఐక్యతతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీ ఫౌండేషన్ సభ్యులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్, యాంసాని సందీప్ అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత పొన్నం

**గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు**
**9.75కోట్లు మంజూరు హర్షనీయం**
**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు**
**పాండ్రాల దాము**



**హుస్నాబాద్ అక్కన్నపేట సెప్టెంబర్ 4 (నినాదం) :** గిరిజన ప్రాంతమైనటువంటి అక్కన్నపేట మండలానికి 9.75 కోట్ల నిధులు మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరు చేయడం ఆనందనీయమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాండ్రాల దాము అన్నారు. ఈ నిధులు గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ నిధులతో పంతులు తండా నుండి ధరావత్ తండా వరకు సిసి రోడ్డు, అలాగే పంతులు తండా నుంచి పిక్కుతాండా వరకు మరో సిసి రోడ్డు, తుక్కి తండా నుండి నందారం వరకు బీటీ రోడ్డు, పంజాగుట్ట తండా క్రాస్ నుండి రాజ్ తండా వరకు బిటి రోడ్డు, అక్కన్నపేట నుండి నర్సింగ్ తండా వరకు సిసి రోడ్డు, అలాగే అక్కన్నపేట నుండి గోవర్ధనగిరి కి వయా బొడిగపల్లిని కలుపుతూ ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధి కోసం ఈ నిధుల మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులను అక్కన్నపేట మండలానికి కేటాయించినందుకు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రజలంతా రుణపడి ఉంటారని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో అక్కన్నపేట మరింత డెవలప్ కాబోతోందని ఆకాంక్షించారు. నిధులు కేటాయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన బిజెపి నేతలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** జమ్మికుంట రైల్వే స్టేషన్ లో దక్షణ్ , రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైళ్ల నిలుపుదలపై బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణంలో సంబరాలు నిర్వహించారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, బండి సంజయ్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజల కోరిక మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో దక్షిణ్ ఎక్స్ప్రెస్ రాయపూర్ ఎక్స్ప్రెస్ లను జమ్మికుంట రైల్వే స్టేషన్లో హాల్టింగ్ చేయనున్నారని తెలిపారు. దీనితో హైదరాబాద్ న్యూఢిల్లీ మధ్యలో ఈ రెండు ఎక్స్ప్రెస్ ట్రైన్లు నడుస్తాయని వీటిని ప్రజలు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, నాయకులు ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, రమణా రెడ్డి, రావుల కుమార్, రామిడి ఆదిరెడ్డి, గొట్టిముక్కల సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్ ఘరానా మోసం

**చిట్టీల పేరుతో... చీటింగ్ చేసిన మహిళ వైనం.**
**సుమారు రూ. 3కోట్ల మేర కుచ్చుటోపి**
**పెట్టి పరారైనట్టు సమాచారం**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 4(నినాదం):** పైసాపైసా కూడబెట్టి పిల్లల పెళ్ళిళ్ళకు, చదువులు, అవసరాల కోసం చిట్టీలు వేస్తే... ఓ చిట్టీల వ్యాపారీ మహిళ అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెట్టి పరారైంది. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బాలాజీనగర్ లో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన కథనం ప్రకారం... జవహర్ నగర్ కార్పొరేషన్ శాంతినగర్ లో నివసించే చిట్టీల వ్యాపారి మమత అలియాస్ స్వప స్థానికంగా చిట్టీలు వేస్తూ అందరితో నమ్మకంగా ఉండేది. గత 14ఏళ్ళుగా స్థానికంగా ఉంటూ చిట్టీలు, లాటరీలు, అధిక మిత్తిల ఆశతో చాలా మంది వద్ద డబ్బులు తీసుకుని వ్యాపారం కొనసాగిస్తుంది. సుమారు రూ. 3కోట్ల మేర డబ్బులు 200మంది వద్ద తీసుకుని ఉడాయించిందని బాధితులు లబోదిబో అంటున్నారు. చిట్టీలు ఎత్తుకున్న బాధితులు డబ్బులు ఇవ్వాలని మమతను ఒత్తిడి చేయగా చేతులెత్తేసి ఊడాయించి ఉండొచ్చని స్థానికులు తెలిపారు. ఈ విషయమై జవహర్ నగర్ పోలీసులను వివరణ అడగ్గా ఫిర్యాదు అందలేదని పేర్కొన్నారు.

# ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా వేణు మాధవ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందించిన వారిని గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రకటించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి గా విధులు నిర్వహిస్తున్న బీరవెల్లి వేణుమాధవ్ ను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం జరిగింది. బుధవారం కలెక్టర్ ఆడిటోరియంలో జరిగిన ఒక సమావేశంలో వేణుమాధవ్ కు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి డీఈవో చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించి జ్ఞాపికను బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తించి నాకు ఈ పురస్కారాన్ని అందించడం సంతోషంగా ఉందని ఈ పురస్కారంతో నాపై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందిస్తూ వారి అభివృద్ధికి బాసటగా నిలుస్తానని తెలిపారు. నాకు ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# సాంకేతిక విద్యాలయాలలో సీట్లు సాధించాలి

**ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ బి. బీరయ్య**




**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** గ్రామీణ విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ వంటి సాంకేతిక విద్యాలయాలలో సీట్లు సాధించాలని ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ బీ. బీరయ్య అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన విద్యార్థులకు జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ఐటీ, ఐఐటీ వంటి విద్యాలయాలలో సీట్లు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జామ్ అనేది అఖిల భారత స్థాయిలో ఐఐటీ, ఎన్ఐటీ లలో పీజీ చేయడానికి అర్హత పరీక్ష అని, దేశంలో 22 ఐఐటి లు, 32 ఎన్ఐటి లలో సుమారు 6000 పైనా పీజీ సీట్లున్నాయి, జామ్ ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసుకొని ఐఐటీ, ఎన్ఐటీ లలో పీజీ సీట్లను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ డా. ఎస్ ఓదెలు కుమార్, డా. రాజేంద్రం, డా. గణేష్, డా. శ్యామల, డా. మాధవి, రాజకుమార్, ఉమాకిరణ్, డా. రవి, ఎల్. రవీందర్, పి. శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, శ్రీనివాస్, మమత, ప్రశాంత్, శ్రీకాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్, రమేష్, అనూష, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం



**స్థానిక ఎన్నికల సన్నహాక**
**సమావేశంలో బైరెడ్డి రమణారెడ్డి**

**జమ్మికుంట, సెప్టెంబర్ 4 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో బిజెపి జెండా ఎగరవేస్తామని అందుకోసం ఇప్పటినుంచే ప్రతి బిజెపి కార్యకర్త ఒక సైనికుడు వలె పని చేయాలని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. గురువారం ఇల్లందకుంట మండలం లోని రాచపల్లి గ్రామం లో నిర్వహించిన బిజెపి కార్యకర్తల సన్నాహక సమావేశంలో మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని ఈసారి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో ఎంపీటీసీ , జడ్పీ అభ్యర్థులను గెలుస్తామని దానికి అనుగుణంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వ వ్యతిరేక విధానాల బిజెపికి మంచి అవకాశాలు ఉన్నాయని వాటిని అందరం సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో ఉప్పుల రమేష్,గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతి రెడ్డి,ఎనగంటి మహేందర్,రావుల విజయ్ బాబు, తాళ్ల పాపిరెడ్డి, మట్ట పవన్ రెడ్డి, మద్దూరి మల్లేష్, బండ రాజకుమార్, రాజఅంకుశవాలి, మొత్కూరి మహేష్, నరేందర్ రెడ్డి, అరవింద్,చంద్రయ్య, రమేష్,రాములు,వెంకటేష్, నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి-హుస్నాబాద్ నాలుగు వరుసలరహదారి పనులపై సమీక్ష

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, సెప్టెంబర్ 4(నినాదం) :** కొత్తపల్లి,హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారి నిర్మాణం వేగవంతం కోసం అవసరమైన చర్యలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాలుగు వరుసల రహదారి కోసం ఇప్పటికే మార్కింగ్ పూర్తయినందున ఎలక్ట్రికల్ వర్క్స్, బావుల పూడ్చివేత, చెట్లు కత్తిరించడం వంటి పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఇప్పుడున్న రహదారిని వెడల్పు చేస్తున్నందున గ్రామాల గుండా వెళ్తున్న రహదారి నిర్మాణం కోసం గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మానం చేయాలని అన్నారు. అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించడం, కొత్త లైన్ ఏర్పాటు చేయడం వంటి పనులను వేగవంతం చేయాలని అన్నారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నిర్మించనున్న ఈ రోడ్డు కోసం కరీంనగర్ జిల్లా పరిధిలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, జంగపల్లి తదితర గ్రామాల పరిధిలో రోడ్డును ఆనుకొని ఉన్న బావులను పూడ్చివేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, జిల్లా అటవీ శాఖ అధికారి బాలామణి, ఆర్ అండ్ బి ఈఈ నరసింహచారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 5 సెప్టెంబర్ 2025



## నందనగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో
# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**10వ తరగతి పరీక్షలలో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు 10వేల చొప్పున నగదు పురస్కారం**
**విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని కలలు నిజం చేసుకోవాలి**
**మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్**






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ నందానగర్లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం వారు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరైనారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన ఎస్ కావ్య కు 10వేలు (572/600) రెండవ ర్యాంకు సాధించిన పి హరిచరణ్ కు 10వేల (560/600) నగదు పురస్కారాన్ని వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు.

ఉపాధ్యాయులకు బహుమతులను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, విద్యార్థులు పదవ తరగతిలో కష్టపడి చదివి మంచి ర్యాంకులను సాధించాలన్నారు,

మంచిర్యాంకులను సాధించిన వారికి ఇంకా పెద్ద మొత్తంలో నగదు పురస్కారాన్ని అందజేస్తామన్నారు.

**విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు.**

కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులందరూ అర్హత కలిగిన బి.ఎడ్., ఎంబీఏ, పిజి చదివిన ఉపాధ్యాయులు ఉన్నారు కాబట్టి, ఈసారి కూడా పదవ తరగతి లో 100% ఉత్తీర్ణత వస్తుందని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమావతి, ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిపరుడు కాదు ఆరడుగుల
# బుల్లెట్టు : మెతుకు ఆనంద్



**వికారాబాద్, సెప్టెంబర్ 4(నినాదం) :** వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, హరీష్ రావు పై ఇటీవల చేసిన కవితక్క వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అన్నారు. ఈ వ్యాఖ్యల వెనుక బలమైన శక్తులు పని చేస్తున్నాయనీ, కేసీఆర్ కుటుంబాన్ని చీల్చేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. అధినేత కేసీఆర్ ఎప్పుడూ వ్యక్తిగత సంబంధాల కంటే పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చారు. వారి నిర్ణయాలను మేమందరం శిరసావహిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి ఇప్పటి వరకూ హరీష్ రావు నిస్వార్థంగా పోరాడారని తెలిపారు . ఆయన రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా సిద్ధిపేటకు గొప్ప వరమని కొనియాడారు. అదేవిధంగా జోగినిపల్లి సంతోష్ కుమార్ ఎప్పుడూ కేసీఆర్ కు అత్యంత నమ్మకస్తుడని ఆయన చెప్పారు. కాళేశ్వరం అంశంపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను హరీష్ రావు ఆధారాలతో తిరస్కరిస్తున్నారని, అందువల్లే కాంగ్రెస్ కంటిమీద కునుకు లేకుండా పోతుందన్నారు. హరీష్ రావుని రాజకీయంగా ఎదురుకోలేక కొన్ని పార్టీలు కుట్రలకు తెరలేపుతున్నాయి. రాజకీయాల్లో అబద్ధం వేగంగా వ్యాపిస్తుందని, ఎవరో చేసిన కుట్రలో కీలుబొమ్మగా మారి నిజాన్ని దాచిపెట్టి అబద్ధాన్ని సృష్టించి, ఒకరి మీద నిందలు వేస్తే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని జోష్యం చెప్పారు.

## డ్రైనేజీ సమస్యలపై అధికారులతో కలిసి పర్యటించిన
# కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



**నాచారం, సెప్టెంబర్ 4 (నినాదం) :** నాచారం డివిజన్ వి ఎస్ టి కాలనీలో డ్రైనేజీ సమస్యలపై కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు డ్రైనేజీలలోని మట్టి తీయడం లేదని కార్పొరేటర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే రేణుక ఎల్లమ్మ గుడి ముందు వీధి మరియు పక్క వీధిలలో తొందరగా డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరడం జరిగింది. డ్రైనేజీలు తొందరలోనే ప్రారంభిస్తామని అలాగే సిమెంటు రోడ్లు కూడా ఇదివరకే మంజూరైనవి తిరిగి కొత్త బడ్జెట్ వేయడం జరిగిందని తొందర్లోనే రోడ్లు కూడా వేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, సివరేజ్ సూపర్వైజర్ రాకేష్, కాలనీ వాసులు జాన్ వెస్లీ, సుగుణాకర్ రావు, వాసు, రోహిత్, బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో ఎవరు దొంగిలించలేనిది విద్య మాత్రమే

**భూమికి వెలుగును ఇచ్చేది సూర్యుడు**
**సమాజానికి వెలుగులు నింపేది ఉపాధ్యాయుడు**
**గురు పూజోత్సవ వేడుకల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**






**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్4,(నినాదం):** గురుపూజోత్సవం (టీచర్స్ డే)సందర్భంగా శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఉత్తమ గురువులను ఎమ్మెల్యే సన్మానించి, పదవీ విరమణ చేసిన గురువులకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డులను అందజేశారు. అనంతరం షెడ్రక్ అధ్యక్షతన జరిగిన టీచర్స్ డే వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ టీచర్స్ డే సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించే గురువులందరికీ టీచర్స్ డే శుభాకాంక్షలు భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి, 2 వ రాష్ట్రపతి అయిన ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని టీచర్స్ డే గా జరుపుకోవడం గురువులకు ఈ దేశం ఇచ్చే విలువకు తార్కాణం అన్నారు. గురువులు లేనిదే విద్య లేదు ప్రపంచంలో అన్ని రంగాలలో ఉన్న మేధావులను తీర్చిదిద్దేది గురువులే.. రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి రాష్ట్రపతి వరకు ఈ దేశంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక గురువుకి శిష్యులే ఈ సమాజానికి భావి భారత పౌరులను అందించేది కేవలం ఉపాధ్యాయులే విద్యతోపాటు జీవిత పాఠాలు నేర్పేది కూడా గురువులే ప్రపంచంలో ఎవరూ దొంగలించలేనిది విద్య మాత్రమేనని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. అటువంటి విద్యను మనకు అందించే గురువులను సన్మానించుకోవడం మనందరి కర్తవ్యం ప్రతి మనిషి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే గురువుల వద్ద విద్యతో పాటు క్రమశిక్షణ కూడా నేర్చుకోవాలి. నేటి సమాజంలో కార్పొరేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడాలంటే చాలా కష్టంగా ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా బస్తీలలో పర్యటించి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా విద్య యొక్క ఔన్నత్యాన్ని వివరించాలని ఆయన సూచనలు చేశారు.

# బాధితులకు ఆర్థిక సాయం



**మహేశ్వరం, సెప్టెంబర్ 4 (నినాదం) :** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన సిరిగాని లాలయ్య అనే గత అతనికి ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో అతనికి రెండు కండ్లు నరాలు కట్టుకోవడంతో లాలయ్య అనే వ్యక్తి కి రెండు కళ్ళలో కంటి చూపు మందగించింది ఈ విషయం తెలుసుకున్న పోలేపల్లి గ్రామవాసి మాజీ ఎంపిటిసి దోనదుల కుమార్ కంటి చూపు కోల్పోయిన లాలయ్య భార్య కుటుంబ సభ్యులతో తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారి దృష్టికి తీసుకుపోవడంతో లాలయ్య ఇంటి నిర్మాణం కోసం సాయం చేయమని అడగడం జరిగింది లాలయ్య ఇల్లు నిర్మానించేటప్పుడు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇసుక స్టీలు సిమెంటు లాలయ కుటుంబానికి సహకారం చేస్తానని ఉప్పల వెంకటేష్ గారు చెప్పారు లాలయ్య కుటుంబ సభ్యులతో పాటు పోలపల్లి గ్రామస్తులు వెంకటేష్ అన్నకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్ మాజీ ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమరాజు శ్రీరాములు లాలయ్య యాదయ్య వెంకటయ్య శ్రవణ్ గ్రామ టిఆర్ఎస్ యూత్ నాయకులు గ్రామ పెద్దలు గ్రామ యువకులు పాల్గొన్నారు

## ఘనంగాలక్ష్మీ నగర్ కాలనీలో
# గణపతి ఉత్సవాలు



అల్వాల్, సెప్టెంబర్ 4 (నినాదం) శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో అమ్మవారి గుడిలో గణేష్ యొక్క నవరాత్రులకు సంబంధించి నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా కాలనీ అధ్యక్షులు బి నాగేశ్వరరావుఆధ్వర్యంలో అనంతశర్మచే సత్యనారాయణ వ్రతం చేయించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బి నాగేశ్వరరావుగుడి కమిటీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, జైపాల్ రెడ్డి, సాయిరాం గౌడ్, నారాయణ, మనోహర్, తాటికొండ రాజు, భాస్కర్ రావు శివప్రసాద్ నారాయణ అనిల్ రాము లింగారెడ్డి శ్రీకాంత్ రావుఈ కార్యక్రమానికి పూజా కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షులు అశోక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కేబుల్ శేఖర్ ,వెంకట్రావు, మధుసూదన్ గౌడ్, సదానందం అశోక్ లో సందర్శించి గణేష్ యొక్క ఆశీస్సులుతీసుకున్నారు

## ప్రశాంతంగా వినాయకుని నిమజ్జనం బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్పీ నారాయణ రెడ్డి



**కారాబాద్, సెప్టెంబర్ 4(నినాదం ) :** నవరాత్రులు దీపదూప నైవేద్యం అందుకున్న బొజ్జగణపయ్య విగ్రహాల నిమజ్జన కార్యక్రమం గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా నిర్వహించా రు. నింజ్జనం ప్రశాంతంగా నిర్వహించడానికి జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పదకొండు వందల పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. అదేవిధంగా జియోట్యాగ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో తొమ్మిదవ రోజు గురువారం దాదాపు 850 వినాయక విగ్రహాలను నింజ్జనం చేశారు. ఐదు రోజుల్లో దాదాపు 250 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు ఎస్పీ తెలిపారు. త్వగతిన శోభయాత్రను ప్రారంభించాలని సూచనలు చేశారు. వికారాబాద్ టౌన్ లోని విగ్రహాలను శివారెడ్డి పేట, కొంపల్లి చెరువులో, పరిగి ప్రాంతం విగ్రహాలను లన్నాపూర్ చెరువులో తాండూర్ ప్రాంతం విగ్రహాలను కొకట్ ప్రాంతం జలాశాయాల్లో నిమజ్జనం చేయాడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో లో నిర్దేశించిన జలశయాల్లో నిమజ్జనం చేశారు. భక్తి శ్రద్దలతో శోభయాత్ర ప్రశాంతంగా జరిగింది. ఆయా గ్రామాలనుండి కొందరు వినాయకుడి విగ్రహాలను శ్రీశైలం జలాశయం లో నిమజ్జనం కోసం తరలించారు. ఆయా పట్టణాలలో నిమజ్జన శోభ యాత్రను తిలకించిడానికి కావాల్సిన వేదికలను ఏర్పాటు చేశారు. దాతలు నిమజ్జనం సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పదకొండవ రోజు నిమజ్జనం చేయాలనుకున్న వారు విగ్రహాలను కదిలించి ఉంచారు. నిమజ్జనం శోభయాత్రలో వయోజనులతో పాటు చిన్నారులు సహితం ఉత్సాహంగా పాల్గొన్నారు. పదకొండవ రోజు మరిన్ని విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది




**వికారాబాద్, సెప్టెంబర్ 4 (నినాదం) :** ఉపాధ్యాయ వృత్తి పవిత్ర మైనదని ప్రధానోపాధ్యాయులు పద్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వైష్ణవి ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఒక గొప్ప సేవతో కూడిన విలువైన వృత్తి గా అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని క్రమశిక్షణతో పాటు నైతిక విలువలను కూడా బోధించాల్సిన అవసరం ఉందన్నారు. గురువుల మార్గదర్శకత్వం లేకుండా సమాజం ముందుకు సాగలేదని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తులందరూ భక్తిశ్రద్ధలతో గణపతిని పూజించాలి



**మహేశ్వరం, సెప్టెంబర్ 4 (నినాదం) :** ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్లోని మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ . 7 శ్రీరామ్ సేన గణేష్ ఉత్సవ కమిటీ మండపం లో టీపీసీసీ చైర్మన్ ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ గారు దర్శించుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆల వెంకటరెడ్డి ఈ పూరి బద్రీనాథ్ గుప్తా అంతటి శ్రీనివాస్ గౌడ్ రమాకాంత్ గుప్త పల్లెల నరసింహారెడ్డి యాదవ రెడ్డి మనోహర్ కార్తీక్ ముదిరాజ్ రంజిత్ గుప్తా శ్యామ్ దీపక్ ముదిరాజ్ గురు ప్రసాద్ గుప్త రవీందర్ రెడ్డి మరియు మహిళా సోదరీమణులు రాణి రెడ్డి అమల ముదిరాజ్ సిరిసినగండ్ల యాదమ్మ పద్మమ్మ కిష్టమ్మ సరిత కిష్టమ్మ సుష్మిత మమత నిర్మల అనూష మట్ట మంగమ్మ శృతి మొదలగు వారు పాల్గొన్నారు

## శిష్యుల ఎదుగుదలే గురు దక్షిణగా
# భావించే ఒకే ఒక వ్యక్తి ఉపాధ్యాయుడు

**సొంటిరెడ్డి పున్నారెడ్డి**




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్, చిత్తారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శ్రీ ఎస్ పి ఆర్ సంస్థల ఫౌండర్, చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ శిష్యుల ఎదుగుదలే గురువుకు అతి ముఖ్యమైన గురుదక్షిణగా భావించే ఏకైక వ్యక్తి ఉపాధ్యాయుడు అని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భం గా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. డాక్టర్ సర్వేపల్లి మన దేశ రాష్ట్రపతి కావడానికి ముందు ఆయన ఉపాధ్యాయులుగా పనిచేశారని ఈ సందర్భం గా గుర్తు చేశారు. క్రమశిక్షణ లేని విద్యార్థులు దేశాభివృద్ధికి తీరని నష్టం అని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన మహిళ శవమై కనిపించెను

**సాకేత్ టవర్స్ సమీపంలో మహిళ దారుణ హత్య**

**జవహర్ నగర్ సెప్టెంబర్ 4 (నినాదం):** రెండు రోజుల క్రితం అదృశ్యమైన మహిళ శవమై కనిపించింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమ్మిగడ్డలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం కాప్రా మండల పరిధి జమ్మిగడ్డలోని మారుతి నగర్ మణెమ్మ( 37) కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తుంది. ఈనెల 2వ తేదీన మనేమ్మ అదృశ్యమైందని మంగళవారం జవహర్ నగర్ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. గురువారం సాయంత్రం జమ్మిగడ్డలోని సాకేత్ టవర్ సమీపంలో నిర్మానుష ప్రాంతంలో దుర్వాసన వస్తుందని స్థానికులు పోలీసులకు తెలిపారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్ళిన పోలీసులు పరిశీలించగా ఓ మహిళా మృతదేహంగా గుర్తించారు. జమ్మిగడ్డ ప్రాంతంలోని మహిళ అదృశ్యమైనట్లు ఈనెల మూడవ తేదీన కేసు నమోదైన మణెమ్మగా అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులు కుటుంబ సభ్యులకు చూపించగా మణెమ్మ అని ఆమె కుమార్తె తెలియజేసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గుర్తుతెలియని దుండగులు చంపి ఉంటారని పోలీసులు పేర్కొన్నారు. కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని త్వరలోనే దుండగులను పట్టుకుంటామని తెలిపారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 5 సెప్టెంబర్ 2025

## స్టెనోగ్రాఫర్ పోస్టు
# భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం
### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.వి. రమేష్

**ఆసిఫాబాద్,సెప్టెంబర్ 4(నినాదం):**
జిల్లాలోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో స్టెనోగ్రాఫర్ గ్రేడ్ పోస్టు భర్తీ కొరకు పదవి విరమణ పొందిన జ్యుడీషియల్ ఉద్యోగులతో పాటు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.వి. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా పోస్ట్, కొరియర్ ల ద్వారా సీల్డ్ కవర్ లో దరఖాస్తు చేసుకోవాలని, నేరుగా కానీ, వ్యక్తుల ద్వారా కానీ వచ్చే దరఖాస్తులు తీసుకోబడవని తెలిపారు. పదవి విరమణ పొందిన జ్యుడీషియల్ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, అభ్యర్థులు 65 సంవత్సరాల వయసు పూర్తి చేసుకుని, నిబంధనల ప్రకారం అర్హత కలిగి ఉండాలని తెలిపారు. పదవీ విరమణ ఉద్యోగులు లేని పక్షంలో అర్హత కలిగిన అభ్యర్థులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జూలై 1, 2025 నాటికి అభ్యర్థుల వయసు 18 నుండి 34 సంవత్సరాల మధ్య ఉండాలని, షెడ్యూల్డ్ కులములు/ షెడ్యూల్ తెగలు/ వెనుకబడిన తరగతులు/ ఈ.డబ్ల్యూ.ఎస్. అభ్యర్థులకు 5 సంవత్సరాలు, దివ్యాంగ అభ్యర్థులకు 10 సంవత్సరాల వయసు సడలింపు ఉంటుందని తెలిపారు.

## గురువు లేని విద్య గుడ్డిది..
### -ప్రిన్సిపాల్ డా. గోల్డిబల్బీర్ కౌర్
### -గర్రెపల్లి మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**సుల్తానాబాద్, సెప్టెంబర్ 04(నినాదం):**
ఉపాధ్యాయ దినోత్సవం పునస్కరించుకొని గర్రె పల్లి మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వే డుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. గోల్డి బల్బీర్ కౌర్ మాట్లాడుతూ,ప్రతి వ్యక్తికి తొలి గురువు అమ్మ, కానీ గురువు మాత్రం రెండవ త ల్లిని అంటారు. విద్యార్థులను ఉన్నత పదవులు అధిరోహించడానికి తండ్రి పాత్రను గురువు పోషి స్తాడని పేర్కొన్నారు. గురువు లేని విద్య గుడ్డిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహా పుణ్యకార్యం
### -మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం



**కోదాడ,సెప్టెంబర్ 4(నినాదం):**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు కోదాడ పట్టణంలోని మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి డెలిగేట్ కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఎడవల్లి బాల్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ లు హాజరై వినాయకుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ...భారత దేశ సంస్కృతిలో భాగంగా వినాయక చవితి సందర్భంగా వేలాదిమందికి గణేష్ మండపాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. పురాతన సంప్రదాయాలను గౌరవించడం మన బాధ్యతని గుర్తు చేశారు.అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ పండితులు, విష్ణుబొట్లహరిప్రసాద్ శర్మ యూత్ అధ్యక్షులు చలిగంటి ప్రసాద్ బాలెబోయిన శ్రీనివాస్ చలిగంటి మురళి కొలిపాక రాజేష్ బాడిష రమేష్ సత్తార్ తో పాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ పద్మావతి నగర్‌లో
## ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**కోదాడ, సెప్టెంబర్ 4 (నినాదం):**
కోదాడ పట్టణంలోని ఉత్తం పద్మావతి నగర్ లో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద శివాజీ యూత్ ఆధ్వర్యంలో సాంకృతిక కార్యక్రమాలు ఘ నంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపా రి బిల్డర్ కొండా రాంబాబు పాల్గొని స్వామి వారికి విశేష పూజ కార్యక్రమాలు



నిర్వహించారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు అనంతరం శివాజీ యూత్ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొండ రాంబాబును శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు ప్రతి సంవత్సరం గణేష్ మండపం వద్ద సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులను పలువురును అభినందించారు ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నవారు మండవ ప్రసన్నకుమార్ హనుమాన్ యూత్ సభ్యులు వెన్నా సీతారామ్ కాసాని నాగేశ్వర్ రావు కట్టె కోల గోవింద్ గుండు అంజి వేణు వీరేంద్ర వర్మ గురవయ్య సతీష్ మరియు శివాజీ యూత్ సభ్యులు సుధర్శన్ సందీప్ శ్రీరామ్ నికిల్ సుధాకర్ శ్రీధర్ హేమంత్ జశ్వంత్ కిరణ్ తది తరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**కోదాడ, సెప్టెంబర్ 4(నినాదం):**
కోదాడ మున్సిపాలిటీ పరిధి 2వ వార్డు లక్ష్మీపురంలో రూ.3 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నిధులు నుండి చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణానికి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పనుల జాతరతో నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్య క్రమంలో మోడె సైది బాబు యాదవ్, జంగా కృష్ణయ్య యాదవ్, అలవాల కోటయ్య గౌడ్, సోమపంగు శ్రీనివాస్, భూమా ఉపేందర్, హరీష్ యాదవ్, కొండలు యాదవ్, ఓట్టికూటి సత్య నారాయణ గౌడ్,వెంకటేశ్వర్లు,వేణు గౌడ్,మౌలానా, మీరా, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి
### కలెక్టర్ కుమార్ దీపక్



**సెప్టెంబర్ 4, 2025:** వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా శోభయాత్ర నిర్వహించే రూట్ మాప్, ఇతర ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి. సి. పి. ఎ. భాస్కర్, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్య శాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అనంతరం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల డి సి పి, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు లతో కలిసి జైపూర్ మండలం ఇందారం సమీపంలోని గోదావరి వంతెన పై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వినాయక శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన మెనూ సక్రమంగా అమలు చేయాలి



**ఆసిఫాబాద్,సెప్టెంబర్ 4 (నినాదం):**
ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంక్షేమంలో భాగంగా చేపట్టిన మధ్యాహ్న భోజనంలో నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం జెండాగూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన నాణ్యత, హాజరు పట్టికలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన రుచికరమైన ఆహారాన్ని మధ్యాహ్న భోజనం మెనూ ద్వారా అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు విధానాన్ని పరిశీలించి, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వేడుకలలో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అంకుశాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శించి రిజిస్టర్లు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు, విద్యార్థుల గైర్హాజరపై ప్రతి రోజు సమీక్షించాలి
### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి దీపక్ తివారి





**ఆసిఫాబాద్,సెప్టెంబర్ 4(నినాదం):**
ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుపై మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు సమీక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో దహెగాం, బెజ్జూర్, పెంచికల్ పేట, చింతల మానేపల్లి మండలాల మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 10 గంటలలోపు మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థుల గైర్హాజరు పై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షించాలని తెలిపారు. 50 శాతం విద్యార్థులు గైర్హాజరు అవుతున్నారని, ఇందుకు గల కారణాలను తెలుసుకొని సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు కాకూడదని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుం టుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రా గునీటిని అందించాలని, విద్యార్థుల ఆరో గ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలలో విద్యా ర్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సమన్వయకర్త అబిద్ అలీ, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి



**ఆసిఫాబాద్,సెప్టెంబర్ 4(నినాదం):**
ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని తిర్యాణి మండలంలోని ఉల్లిపిట్ట గ్రామపంచాయతీ పరిధిలో గల దంతంపల్లి గ్రామం, భీమ్ జి గూడ గ్రామపంచాయతీ పరిధిలోని బుగ్గ గూడ గ్రామం, గిన్నెధరి బాలికల ఆశ్రమ పాఠశాలలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేష్ తో కలిసి సందర్శించి పాఠశాలల పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. అనంతరం గిన్నెధరి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, జర బాధితుల వివరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. జ్వర కేసులు నమోదు అవుతున్న దృష్ట్యా గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పంచాయితీ, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది సమన్వయంతో ఇంటింటి జ్వర సర్వే చేసి సత్వర వైద్య సేవలు అందించాలని తెలిపారు. చింతపల్లి గ్రామంలో జ్వరం తో బాధపడుతున్న వారిని, వైద్య సహాయం పొందుతున్న బాలికలను కలిసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు నానో స్ప్రే యూరియా వాడాలి



**కోదాడ సెప్టెంబర్ 04(నినాదం):**
యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో స్ప్రే యూరియా వాడాలని స్ప్రే యూరియా వలన దిగుబడి ఎక్కువగా ఉంటదని సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి అన్నారు. గురువారం రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని తమ్మరలో నానో స్ప్రే యూరియా పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి పాల్గొని మాట్లాడుతూ... నానో యూరియా వాడడం వలన వాతావరణ, నీటి, నేల కాలుష్యం తగ్గుతుందని ఈ స్ప్రే ఆకుల మీద పడటం వలన వెంటనే దాని రిజల్ట్ తో పాటు పొలం వేపుగా ఎదిగిద్దని అన్నారు. యూరియా వేయడం వలన నేల కాలుష్యము అవుతుందని ,యూరియా మొక్కకు మొక్కకు మధ్యలో పడటం వలన అది ఉపయోగం లేకుండా పోతుందని అన్నారు. ఈ స్ప్రే అన్ని వ్యవసాయ సహకార సంఘాలలో లభిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రజని, పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస రెడ్డి, ఏఈఓ నగేష్, మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్, కనగాల శ్రీధర్, స్వామినేని వెంకటేశ్వర్లు, కనగాల కొండయ్య, మందరపు నాగేశ్వరరావు, కనగాల పుల్లయ్య, మాతంగి ప్రసాద్, బొల్లు రామకృష్ణ, గోపాల్, లోకేష్, సతీష్, నగేష్, తదితర రైతులు పాల్గొన్నారు.

## నిమ్మగూడెంలో వైద్య శిబిరం




**మహాముత్తారం, సెప్టెంబర్ 04(నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామంలో గురువారం వైద్య శిభిరంను ఏర్పాటు చేశారు. ఈ శిభిరంలో 52 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు ఇంటింటా తిరుగుతూ సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవంటూ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు వేడి చేసి చల్లార్చిన నీటినే సేవించాలని, దోమలు వృద్ధి చెంద కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సందీప్, దీప్తి, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ఏఎన్ఎంలు సులోచన, సుజాత, జ్ఞానేశ్వరి, ఆశ వర్కర్లు సుజాత , కవిత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖానాపురంలో ఘనంగా
## గణనాథుడు శోభా యాత్ర



**కోదాడ, సెప్టెంబర్ 4(నినాదం):**
అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని బీసీ కాలనీలో గణపతి నవరాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం గణపతి శోభాయాత్ర కార్యక్రమాన్ని కోలాటాలతో డిజె చప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ ఘనంగా గణపతికి వీడ్కోలు పలికారు. నవరాత్రులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించామని, ప్రతి ఏడాది కులమతాలకు అతీతంగా పండుగ నిర్వహిస్తామని పేర్కొన్నారు. గణనాథుడు విగ్రహాన్ని అందించిన శీలం నాగేంద్రబాబు దంపతులకు, అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేసిన కంటు లాజర్ దంపతులకు కాలనీ ప్రజలు అభినందన తెలిపారు. భవిష్యత్తులో కూడా మంచి కార్యక్రమాలను నిర్వహించాలని, హిందూ సాంప్రదాయ పద్ధతులను కొనసాగించాలని కోరారు.ఈ శోభాయాత్రలో కాలనీ మహిళలు ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రూ. 20 వేలు లంచం తీసుకుంటూ
## ఏసీబీకి చిక్కిన ఫిషరీస్ అధికారిని చారిత



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 4 (నినాదం):**
నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న మత్స్యశాఖ అధికారి ఎం. చారిత రెడ్డి గురువారంలంచం స్వీకరిస్తూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు. వివరాల ప్రకారం.. ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీకి కొత్త సభ్యుల అనుమతుల కోసం ఫిర్యాదుదారుని నుంచి రూ.20,000 లంచం డిమాండ్ చేసి స్వీకరించారు. అధికారి సూచన మేరకు హ్యాండ్‌బ్యాగ్‌లో పెట్టుకున్న లంచం మొత్తాన్ని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అధికారిణి తన పదవిని దుర్వినియోగం చేసి అవినీతిపరంగా వ్యవహరించినట్టు తేలడంతో ఆమెను అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు, హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ %డ% ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరు పరిచారు. కేసు దర్యాప్తులో ఉంది. లంచం డిమాండ్ జరిగితే వెంటనే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు. అదేవిధంగా ద్వారా కూడా సమాచారం అందించవచ్చని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారుల వివరాలు రహస్యంగా ఉంచబడతాయి అని ఏసీబీ అధికారులు తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలకు స్కానర్ ప్రింటర్
## బహూకరించిన మాజీ ఎమ్మెల్యే కుటుంబం



**మునుగోడు, సెప్టెంబర్ 4 (నినాదం):**
మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ,కీర్తిశేషులు గాదరి మారయ్య రిటైర్డ్ పి ఇ టి కుమారుడు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే, గాదరి కిషోర్ తండ్రి గాదరి మారయ్య జ్ఞాపకార్థం మునుగోడు ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయల విలువ గల కంప్యూటర్, స్కానర్, మరియు ప్రింటర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బాల ప్రసాద్ కు అందజేశారు.ఈ కార్యక్రమానికి, కీర్తిశేషులు గాదరి మారయ్య సతీమణి సుజాత కుటుంబ సభ్యులు గాదరి కిరణ్ కుమార్ గోలి చెన్నకేశవులు హాజరై పాఠశాల యజమాన్యానికి అందజేశారు.ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ, పాఠశాలకు బహుకరించిన కంప్యూటర్ స్కానర్ ను ఉపయోగించి విద్యార్థులకు అవసరమైన అభ్యసన సామాగ్రిని అందజేసి వారి అభివృద్ధికి పాటు పాడాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ పాఠశాలలో పనిచేసే వ్యాయామ ఉపాధ్యాయుడు ఐయిన విద్యాసాగర్ కోరిక మేరకు మరియు తనకి మునుగోడు పట్టణంతో ఉన్న అనుబంధం వలన పాఠశాలకు విరాళంగా ఇస్తున్నామనీ పాఠశాలకు సక్రమంగా వీటిని ఉపయోగించుకోవాలని కోరారు. గోలి చెన్నకేశవ మాట్లాడుతూ, తాను పాఠశాల పూర్వ విద్యార్థిననీ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అందరు కృషి చేయాలని కోరుతూ, తను విద్యార్థిగా ఉన్న నాటి పాఠశాల స్మృతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్ పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ స్కానర్ ను బహుకరించిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మాతృమూర్తి గాదరి సుజాత , సోదరుడు గాదరి కిరణ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయులు కె సత్తి రెడ్డి, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్, పి డి చంద్రం, కే రత్నయ్య , వెంకట రెడ్డి రాజేశ్వర్ , అన్నపరెడ్డి, బాబురావు, సత్తయ్య, సబిత, సదాలక్ష్మి, గీత, వాణి తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది బీజేపీ ప్రభుత్వమే-
### నియోజకవర్గ ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**మహాముత్తారం, సెప్టెంబర్ 04(నినాదం):**
రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని నియోజకవర్గ ఇంచార్జీ చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కేంద్రంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం లో భాగంగా నిమ్మగూడెం, యామన్ పల్లి, మహాముత్తారం గ్రామాల నుండి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు నరేంద్ర మోడీ పాలనా చూసి నియోజకవర్గ ఇంచార్జి సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి సమక్షంలో బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ లో చేరారు.

